**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 04.07.2024** **సమయం: 12.30 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. కజక్‌స్థాన్‌లోని అస్తానాలో ఈరోజు జరిగే షాంఘై సహకార సంస్థ (**SCO**) సదస్సులో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తారు.
2. స్మార్ట్ సిటీ మిషన్ కింద వంద నగరాలు 90 శాతం అభివృద్ధి పనులను పూర్తి చేసుకున్నాయని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ తెలియజేసింది.
3. జమ్ము, కశ్మీర్, లద్దాఖ్ తో సహా దేశ ఈశాన్య ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.
4. టీ20 క్రికెట్ ప్రపంచకప్ గెలుచుకున్న భారత క్రికెట్ జట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఢిల్లీలో ప్రధాని నివాసంలో కలుసుకుంటుంది.

----------------

## JAISHANKAR - SCO SUMMIT

ఈరోజు కజక్‌స్థాన్‌లోని అస్తానాలో జరిగే షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ) సదస్సులో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తారు. SCO దేశాధినేతల 24వ సమావేశంలో జైశంకర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సదస్సు సందర్భంగా, నాయకులు గత రెండు దశాబ్దాలుగా సంస్థ కార్యకలాపాలను సమీక్షించాలని దేశాల బహుపాక్షిక సహకారం అవకాశాలను గురించి చర్చించాలని భావిస్తున్నారు. ప్రాంతీయ, జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశాలను కూడా సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ప్రధానమంత్రి 'సెక్యూర్' SCO. దార్శనికతలో ప్రాధాన్యతా అంశాలను ఈ సదస్సులో చర్చిస్తారు. SECURE అంటే - భద్రత, ఆర్థిక సహకారం, అనుసంధానం, ఐక్యత, సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతకు గౌరవం, పర్యావరణ పరిరక్షణ. భారత్ మొట్టమొదటి SCO అధ్యక్షతన, SCO దేశాధినేతల 23వ సమావేశాన్ని – గత ఏడాది జులై 4న నిర్వహించింది.

నిన్న, డాక్టర్ S జైశంకర్, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి - ఆంటినియో గుట్రేస్ తోనూ, కజకస్తాన్, రష్యా, బెలారస్, ఉజ్బెకిస్తాన్, తజికిస్థాన్‌లకు చెందిన విదేశాంగ మంత్రులతో శిఖరాగ్ర సమావేశం సమావేశమయ్యారు. అస్తానాలోని పుష్కిన్ పార్క్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆయన నివాళులర్పించారు. (NSD)

-----------------

## JAISHANKAR-CHINA FM

ఇదిలాఉండగా, డాక్టర్ జైశంకర్ ఈరోజు అస్తానాలో చైనా విదేశాంగమంత్రి వాంగ్ యిని కలిశారు. సరిహద్దు ప్రాంతాల్లోని మిగిలిన సమస్యలను త్వరగా పరిష్కరించడంపై వారు చర్చించారు. ఆ దిశగా దౌత్య, రక్షణ మార్గాల ద్వారా ప్రయత్నాలను రెట్టింపు చేసేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... జైశంకర్ వాస్తవ నియంత్రణ LACని గౌరవించడం, సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, భద్రతలు కాపాడటం చాలా అవసరం ఉందన్నారు. (NSD)

-----------------

## GOVT-SMART CITY MISSION

స్మార్ట్ సిటీ మిషన్ కింద.. లక్షా 44 వేల కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో.. వంద నగరాల అభివృద్ధి ప్రాజెక్టులలో 90 శాతం పూర్తి చేసుకున్నాయని ప్రభుత్వం వెల్లడించింది. స్మార్ట్ సొల్యూషన్స్, అప్లికేషన్ ద్వారా పౌరులకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందిస్తూ.. ప్రధాన మౌలిక సదుపాయాలు, మెరుగైన జీవన ప్రమాణాలను అందించే నగరాలను ప్రోత్సహించేందుకు 2015లో ఈ మిషన్ ను ప్రారంభించారు. కాగా మిగిలిన పది శాతం ప్రాజెక్టులను పూర్తి చేయడానికి మరికొంత సమయం ఇవ్వాలని కొన్ని రాష్ట్రాలు, నగర ప్రభుత్వ ప్రతినిధుల నుండి అభ్యర్థనలు వస్తున్నాయని గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ తెలిపింది. ఈ అభ్యర్ధనలను పరిగణనలోకి తీసుకుని మిషన్ వ్యవధిని 31 మార్చి 2025 వరకు పొడిగించినట్లు వెల్లడించింది. 19 వేల 926 కోట్ల రూపాయల వ్యయంతో కొనసాగుతున్న మిగిలిన 830 ప్రాజెక్టులు కూడా పూర్తిచేసే దశలో ఉన్నాయని పేర్కొంది. (NSD)

-----------------

## IMD RAIN

దేశ రాజధాని ఢిల్లీలో అనేక చోట్ల గత రాత్రి నుంచి ఈ ఉదయం వరకు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షపాతం నమోదయింది. రానున్న నాలుగు రోజుల్లో భారత ఈశాన్య ప్రాంతాల్లో ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. జమ్ము, కశ్మీర్ , లద్దాఖ్, గిల్గిత్, బల్తిస్తాన్, ముజఫరాబాద్,హిమాచల్ ప్రదేశ్, ఛండీగర్, మధ్యప్రదేశ్ పంజాబ్, తూర్పు రాజస్థాన్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది. అలాగే ఉత్తరప్రదేశ్లో ఈరోజు అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని కూడా ఆ శాఖ తెలిపింది. ఉత్తరాఖండ్, అస్సాం, మేఘాలయలో ఈరోజు భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. (NSD)

-----------------

## RAJNATH ARMY AGNIVEER

భారత సైన్యం అగ్నివీరుల సంక్షేమానికి కట్టుబడి ఉందని - రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అగ్నివీర్ అజయ్ కుమార్ పారితోషికాలపై భారత సైన్యం వివరణను రాజ్ నాథ్ సింగ్

సామాజిక మాధ్యమ పోస్టులో తెలియజేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నివీర్ అజయ్ కుమార్ బంధువులకు పరిహారం చెల్లించలేదని సామాజిక మాధ్యమంలో కొన్ని పోస్ట్ లు ప్రచారమౌతున్న నేపథ్యంలో భారత సైన్యం ఈ మేరకు వివరణ ఇచ్చింది. అగ్నివీర్ అజయ్ కుమార్ చేసిన అత్యున్నత త్యాగానికి భారత సైన్యం సెల్యూట్ చేస్తోందని పేర్కొంది. పూర్తి సైనిక లాంఛనాలతో అగ్నివీర్ అజయ్ కుమార్ కు అంత్యక్రియలు జరిగాయని కూడా తెలిపింది. చెల్లించాల్సిన మొత్తంలో అగ్నివీర్ అజయ్ కుటుంబానికి ఇప్పటికే 98 లక్షల 39 వేల రూపాయలు చెల్లించినట్లు భారత సైన్యం తెలిపింది. అగ్నివీర్ పథకంలోని నిబంధనల ప్రకార సుమారు 67 లక్షల రూపాయల ఎక్స్- గ్రేషియా, ఇతర ప్రయోజనాలు పోలీసు వెరిఫికేషన్ తర్వాత ఫైనల్ అకౌంట్ సెటిల్మెంట్పై చెల్లిస్తామని సైన్యం పేర్కొంది. (NSD)

-----------------

**BIDEN PRESIDENT RACE**

రానున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ - డెమోక్రటిక్ ప్రెసిడెంట్ నామినిగా ఎన్నికల రేసుల కొనసాగుతారని వైట్ హౌస్ సమాచార కార్యదర్శి కరీన జీన్ పైర్రె తెలిపారు. (NSD)

-----------------

## PM-VIVEKANANDA

ఈరోజు స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు నివాళులర్పించారు. సామాజిక మాధ్యమం ద్వారా ఒక సందేశమిస్తూ ప్రధానమంత్రి.. స్వామి వివేకానందుడి బోధనలు - కోట్లాది మంది ప్రజలకు బలాన్ని ఇస్తున్నాయి అన్నారు. వివేకానందుని గొప్ప జ్ఞానం, జ్ఞానం కోసం నిరంతర అన్వేషణ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. స్వామి వివేకానందుడు కలలుగన్న సుసంపన్న, ప్రగతి దాయక సమాజానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు. (NSD)

-----------------

**అల్లూరి జయంతి**

స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ముఖ్యంగా గిరిజనులపై బ్రిటీష్ పాలకుల అనుచిత

నిబంధనలు, ఆంక్షలకు వ్యతిరేకంగా మన్యం వీరుడు జరిపిన పోరాటాన్ని గుర్తు చేసుకుని ఆయనకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు పలు చోట్ల ఘనంగా నివాళి అర్పిస్తున్నారు. హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై గల అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద జరిగిన జయంతి వేడుకల్లో మంత్రి ధనసరి అనసూయ, సీతక్క ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. (ఎం.ఎస్.ఎల్)

-----------------

**MODI- CRICKET TEAM (TAKE SUITABLY)**

న్యూఢిల్లీలో భారత పురుషుల క్రికెట్ జట్టుతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమవుతారు. అంతకుముందు, ఈ బృందం దేశ రాజధానిలోని, లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని ప్రధానమంత్రి నివాసానికి చేరుకుంది.

ఇదిలా ఉండగా, బార్బడోస్ గడ్డపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన వారికి స్వాగతం పలకడానికి దేశం మొత్తం ఆసక్తిగా ఉందని కేంద్ర క్రీడా మంత్రి మన్సుఖ్ మాండవియా అన్నారు.  బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ - రాజీవ్ శుక్లా మాట్లాడుతూ... ఈ విజయం వెనుక ఆటగాళ్లు, టీమ్ మేనేజ్‌మెంట్, బీసీసీఐ అధికారులందరి కృషి ఉందని అన్నారు. (NSD)

-----------------

**REV INDIAN CRICKET TEAM-DELHI ARRIVAL**

కాగా, టీ20 క్రికెట్ ప్రపంచకప్ టైటిల్ విజేత భారత జట్టు ఈ ఉదయం ఢిల్లీకి చేరుకుంది. భారత జట్టుకు స్వాగతం పలికేందుకు క్రికెట్ అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ రోజు సాయంత్రం ముంబైలో భారత జట్టు ఓపెన్ బస్ రోడ్ షోలో పాల్గొంటుందని బీసీసీఐ సెక్రటరీ జయ్ షా తెలిపారు. సాయంత్రం 5 నుంచి 7 గంటల మధ్య నారిమన్ పాయింట్ నుంచి వాంఖడే స్టేడియం వరకు విజయయాత్ర నిర్వహిస్తారు.    (NSD)

-----------------

**SWATI MP-I 04.07.2024**

**JAISHANKAR - SCO SUMMIT**

External Affairs Minister Dr S Jaishankar will lead the Indian delegation at the Shanghai Cooperation Organisation (SCO) Summit in Astana, Kazhakstan today. He is representing Prime Minister Narendra Modi at the 24th Meeting of the SCO Council of Heads of State.

During the Summit, the leaders are expected to review the organization's activities over the past two decades and discuss the state and prospects of multilateral cooperation. Topical issues of regional and international importance are also expected to be discussed at the meeting.

India's priorities in SCO are shaped by Prime Minister's vision of a 'SECURE' SCO. SECURE stands for Security, Economic cooperation, Connectivity, Unity, Respect for sovereignty and territorial integrity, and Environmental protection. India, under its first-ever presidency of SCO, hosted the 23rd Meeting of the SCO Council of Heads of State on 4th July last year in virtual format.

Yesterday, Dr S Jaishankar met UN Secretary General Antinio Guttres and his counterparts from Kazhakstan, Russia, Belarus, Uzbekistan and Tajikistan on the sidelines of the summit. He also paid homage at the statue of Mahatma Gandhi in Pushkin Park in Astana. <><><>

**ANUPAM/0735**

**PKM DP-I 04.07.2024**

**PM-VIVEKANANDA**

Prime Minister Narendra Modi today paid homage to Swami Vivekananda on his death anniversary. In a social media post, Mr. Modi said, the teachings of Swami Vivekananda give strength to millions. He said, Swami Vivekananda's profound wisdom and relentless pursuit of knowledge are also very motivating. The Prime Minister reiterated Government's commitment to fulfil Swami Vivekananda's dream of a prosperous and progressive society.

**<><>ANUPAM/1006**

**SWATI MP-1 04/07/2024**

**RAJNATH ARMY AGNIVEER**

Defence Minister Rajnath Singh has said that Indian Army Committed To Welfare Of Agniveers. In a social media post, Mr Singh Singh shared Indian Army's clarification on Emoluments to Agniveer Ajay Kumar. Indian Army said that certain posts on Social Media have brought out that

compensation has not been paid to the next of Kin of Agniveer Ajay Kumar who lost his life in the line of duty. It emphasised that the Indian Army salutes the supreme sacrifice made by Agniveer Ajay Kumar. The last rites were carried out with full Military Honours. The Indian Army said, out of the total amount due, family of Agniveer Ajay has already been paid 98 lakh 39 thousand rupees. It said, Ex -Gratia and other benefits amounting to approximately 67 lakh rupees, as applicable according to the provisions of the Agniveer Scheme, will be paid on Final Account Settlement shortly post-due police verification. The total amount will be around one crore 65 lakh rupees approximately. Indian Army re-emphasised that emoluments due to a fallen hero are paid expeditiously to the Next of Kin of departed soldiers, including Agniveers.

**<><>ANUPAM/0800**

**SWATI MP-II 04.07.2024**

**BIDEN PRESIDENT RACE**

The White House has said that US President Joe Biden is not dropping out as the Democratic presidential nominee for the upcoming Presidential elections. White House Press secretary Karine Jean-Pierre yesterday said that President Biden is clear-eyed and he is staying in the race. Earlier, pressure mounted on the US President after his performance against Republican nominee and former President Donald Trump in the Presidential Debate. Media has reported that President Biden also met a group of Democratic governors yesterday.

**CHIRAG/VARIOUS SOURCES/0834 HRS**

**PKM DP-I 04.07.2024**

**MODI- CRICKET TEAM (TAKE SUITABLY)**

Prime Minister Narendra Modi is meeting the victorious Indian men's cricket team in New Delhi. Earlier, the team reached the Prime Minister's residence at 7, Lok Kalyan Marg in the national capital.

Meanwhile, Union Sports Minister Mansukh Mandaviya welcomed the team with a social media post, saying the whole country is eager to welcome those who hoisted the tricolour on the soil of Barbados. BCCI Vice-President Rajeev Shukla credited all the players, team management and BCCI officials for the victory.

Following the meeting with Prime Minister Modi, the Indian squad is set to fly to Mumbai for an open bus victory parade. Captain Rohit Sharma

has put out a heartfelt appeal for fans to join in the celebration.

**<><><> DURGESH/1154**

**REV INDIAN CRICKET TEAM-DELHI ARRIVAL**

The T20 World Cup title winning Indian cricket team arrived in Delhi from Barbados this morning to a rousing reception.

Fans were gathered in big numbers, cheering and clapping outside the international airport in the national capital to welcome the Men's cricket team and give them a warm reception. The team flew back from Barbados where the Summit Clash of the tournament was held. The departure of the Indian squad was delayed due to Hurricane Beryl.

The Indian squad is scheduled to meet Prime Minister Narendra Modi at his residence today before leaving for Mumbai.

Board of Control for Cricket in India (BCCI) Secretary Jay Shah informed that in Mumbai, the victorious team will take part in an open bus road show this evening. The victory procession will be held between 5 and 7 pm from Nariman Point to the Wankhede Stadium. It will be followed by a felicitation ceremony at the Wankhede Stadium where BCCI will present prize money to the Indian team. Police have made elaborate security arrangements for the road show of the T20 World Cup-winning Indian cricket team. Large number of cricket fans are expected to gather for the parade and the felicitation ceremony.

**ANUPAM/PH/CB/0644 HRS.**

<><><>